TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU






ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 31 సోమవారం 14 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in



## సీఎం అభ్యర్థి ఎవరో ముందు వాళ్లను తేల్చుకోనీయండి

ముంబై: మహారాష్ట్రలోని అధికార మహాయుతి ప్రభుత్వంపై విపక్ష మహా వికాస్ అఘాడి ఆదివారంనాడు విమర్శలు గుప్పించింది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి, అవినీతి, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంపై ఆక్షేపణ తెలిపింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది తొలుత వారిని ప్రకటించనీయండని పేర్కొంది. మహాయుతిలో బీజేపీ, ఎన్‌సీపీ, శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం) ఉండగా, ఎంవీఏలో కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ-ఎస్‌పీ (శరద్ పవార్ వర్గం) ఉన్నాయి.'బీజేపీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. దొంగలు, ద్రోహుల నాయకత్వంలో ఆ పార్టీ పోటీ చేయక తప్పడం లేదు. ముందు తమ సీఎం అభ్యర్థి ఎవరో వారిని ప్రకటించనీయండి. ఆ తర్వాత మా సీఎం అభ్యర్థి ఎవరో మీ అందరికీ తెలియజేస్తాం. మహాయుతి అధికారంలో ఉన్నందున ముందు వారిని ప్రకటించనీయండి" అని ఆదివారంనాడిక్కడ

2లో

### తెలంగాణ ఉద్యమంలో


## అందరినీ కలిపిన 'అలయ్ బలయ్'

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : అక్టోబర్ 13: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమంలో అందరూ ఒక తాటికి వచ్చి కలిసి పని చేసేందుకు ఉపయోగపడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అలయ్ బలయ్ స్ఫూర్తితోనే తెలంగాణ జేఏసీ ఏర్పాటు అయిందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు రాజకీయ నాయకులు విడివిడిగా ఎవరికీ వారు కార్యక్రమాలు నిర్వహించుకునే వారని తెలిపారు.కానీ అలయ్ బలయ్‌తో గవర్నర్ దత్తాత్రేయ అందర్నీ ఒక తాటిపైకి తీసుకు వచ్చారన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్





బలయ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలయ్ బలయ్ కార్యాక్రమం తెలంగాణ సంస్కృతిని కాపాడే మంచి కార్యక్రమం అని ఆయన అభివర్ణించారు. గత 19 ఏళ్ళ నుంచి ఈ కార్యక్రమాన్ని గవర్నర్



## పట్టాలు తప్పిన లోకల్ ట్రైన్

### - పశ్చిమ రైల్వే సేవలకు అంతరాయం

ముంబై, తెలంగాణ ముచ్చట్లు : : లోకల్ ట్రైన్‌కు చెందిన రెండు బోగీలు ముంబైలో ఆదివారంనాడు పట్టాలు తప్పాయి. దీంతో పశ్చిమ రైల్వే డివిజన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ముంబై సెంట్రల్ నుంచి కార్ షెడ్‌లోకి వెళ్తుండగా ఖాళీగా ఉన్న ఈఎంయూ రేక్‌కు చెందిన రెండు కోచ్‌లు పట్టాలు తప్పినట్టు అధికారులు తెలిపారు. రైలు ఖాళీగా ఉండటంతో ఈ ఘటనలో గాయపడిన సమాచారం ఏదీ అందలేదని వెస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి వినీత్ అభిషేక్ తెలిపారు. బోగీలు పట్టాలు తప్పడంతో సబర్బన్ సేవలకు అంతరాయ కలిగిందన్నారు.కాగా, ఈ ఘటన అనంతరం చర్చిగేట్, ముంబై సెంట్రల్ మధ్య 'స్లో ట్రాక్'పై రాకపోకలు నిలిపేశారు. రెండు స్టేషన్ల మధ్య రైళ్లను ఫాస్ట్ లైన్‌కు మళ్లించారు. లోకల్ రైల్ బోగాలు తప్పడంతో పెద్దఎత్తున ప్రయాణికులు ఇబ్బందులకు గరయ్యారు. వెంటనే లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టనట్టు అధికారులు తెలిపారు. రైలు బోగాలు పట్టాలు తప్పడంపై విచారణ

2లో

### ఏపీ వ్యాప్తంగా మద్యం దుకాణాలకు

## 89,882 దరఖాస్తులు



అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా 3396 మద్యం షాపుల కోసం మొత్తం 89,882 దరఖాస్తులు వచ్చాయి. మద్యం టెండర్ల ద్వారా ఏపీ ప్రభుత్వానికి ఏకంగా రూ.1797.64 కోట్ల ఆదాయం వచ్చింది. అక్టోబర్ 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దరఖాస్తులు ఆహ్వానించగా రికార్డుస్థాయిలో వచ్చాయి.రాష్ట్ర వ్యాప్తంగా దాఖలైన దరఖాస్తుల ప్రకారం ప్రతి షాపునకు 25 నుంచి 26 అప్లికేషన్లు వచ్చినట్లు తెలుస్తోంది.ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా,అల్లూరి జిల్లాలో అత్యల్పంగా దరఖాస్తులు దాఖలయ్యా

2లో



### రానున్న నాలుగు రోజులు

## భారీ వర్షాలు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో ఉపరితర ఆవర్తనాలు ఏర్పాడ్డాయని విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రత్యేక సీఎస్ ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ.. ఈ రోజు కోస్తాలో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశముందన్నారు.ఈ నెల 17వ తేదీ వరకు కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. అదే సమయంలో కోస్తా తీరం వెంబడి 40 నుండి 55 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. అలాగే అల్లూరి సీతారామరాజు, ఏలూరు, చిత్తూరు, శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో రానున్న మూడు గంటలల్లో ఒకటి, రెండు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి జల్లు కురిసే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో విపత్తు నిర్వహణ శాఖ అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## దూసుకెళ్లిన బర్నింగ్ కార్..

### జనం బెంబేలు



జైపూర్, తెలంగాణ ముచ్చట్లు : మంటల్లో చిక్కుకున్న డ్రైవర్ రహిత కారు వంతెనపై బీభత్సం సృష్టించింది. వంతెన నుంచి వేగంగా కిందకు దూసు కెళ్లడంతో జనం, వాహనదారులు బెంబేలెత్తారు. బర్నింగ్ కారుకు దారి ఇస్తూ పలువురు వాహనదారులు తమ వాహనాలను వెనక్కి మళ్లించగా, పాదచారులు పరుగులు తీశారు. రాజస్థాన్‌లోని అజ్మేర్, సుదర్శన్ పురా మార్గంలోని ఓ వంతెనపై ఈ ఘటన చోటుచేసుకుది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.కారు మంటల్లో చిక్కుకుని హ్యాండ్ బ్రేక్ విఫలం కావడంతో అతి వేగంగా ముందుకు దూసుకు వెళ్లందని, మార్గమధ్యంలో ఒక మోటరిస్టును ఢీకొందని అగ్నిమాపక దళ అధికారి ఒకరు తెలిపారు. కాగా, కారు బానెట్ నుంచి పొగ రావడం గుర్తించి ఎలివేటెడ్ రోడ్డుపై కారును ఆపానని, కారు నుంచి తాను బయటకు రాగానే హ్యాండ్ బ్రేక్ ఫెయిల్ కావడంతో కిందకు దూసుకుపోయిందని డ్రైవర్ జితేంద్ర జాంగిడ్ తెలిపారు. అగ్నిమాక సిబ్బంది అక్కడకు చేరుకునే లోపు కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, జనం ఊపిరిపీల్చుకున్నారు.

## వైసీపీ దోస్తీకి గుడ్ బై చెప్పిన రాపాక వరప్రసాదరావు



కోమసీమ జిల్లా,తెలంగాణ ముచ్చట్లు : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలింది. 2019ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున గెలిచి వైసీపీకి అనుకూలంగా వ్యవహించిన కోమసీమ జిల్లా రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు వైసీపీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఇప్పటికే

2లో

### ఇచ్చిన మరో హామీ

## నెరవేర్చిన మంత్రి లోకేష్



అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన మరో హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని బోయ, వాల్మీకి సోదరులు యువగళం పాదయాత్రలో తనను కలిసి విన్నవించారన్నారు. వారి సెంటిమెంటును గౌరవిస్తూ వాల్మీకి జయంతిని ఈనెల 17వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అదే రోజు అనంతపురంలో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లని.. వారి ఆత్మ గౌరవాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని నారా లోకేస్ పేర్కొన్నారు.

**రాష్ట్ర పండగగా వాల్మీకి జయంతి..**

కాగా రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 17న అన్ని జిల్లాల్లోనూ వాల్మీకి జయంతి అధికారికంగా నిర్వహిం

2లో

# సంపాదకీయం

## దసరా వచ్చింది-సరదా తెచ్చింది

దసరా వచ్చింది. సరదా తెచ్చింది. పండుగ సరదానే తెస్తుంది. అసలు పండుగ అంటేనే సరదా. పిల్లలకు సెలవులు, పిల్లలను తీసుకొని అమ్మ వారింటికో, అత్తవారింటికో చేరుకునే ఆడపిల్లలు, చిన్నప్పటినుండి కలిసి చదువుకున్న స్నేహితుల కలయిక, బంధువులు ఇలా అందరూ కలుసుకునే కోలాహలమే పండుగ. తెలుగు రాష్ట్రాలలో పండుగ వాతావరణం ఇళ్లల్లో కంటే ముందే ఆదిలాబాద్ నుండి విశాఖపట్నం వరకు నేషనల్ హైవే ల మీద ఉన్న టోల్ గేట్ల దగ్గరే కనిపిస్తుంది. ట్రాఫిక్ జాములు అవుతాయని తెలిసినా ఆ రోజే ప్రయాణం చేయాలనిపిస్తుంది. ఇక ఊళ్ళలోనైతే చెప్పనవసరమే లేదు. తెలంగాణ బతుకమ్మలతో కోలాహలంగా ఉంటే, ఏపీలో దేవీ నవరాత్రుల సంబరాలతో సందడే సందడి. తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆంధ్రా ప్రాంతంలో కూడా బతుకమ్మలు తెలంగాణలో మాదిరిగానే బాగా ఆడుతారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సరిహద్దుగా ఉన్న కృష్ణాజిల్లాలో దేవీ నవరాత్రులు, బతుకమ్మలు రెండూ ఘనంగా చేస్తారు. నిన్న పశ్చిమ కృష్ణాలో ఒక గ్రామంలో నిలువెత్తు బతుకమ్మలను చూస్తుంటే కన్నుల పండుగగా కనిపించింది. పల్లెలన్నీ పూలతో పులకరించిపోయినట్లుగా అనిపించింది. అయితే ఒక తేడాను గమనించాను. నా చిన్నప్పుడు బతుకమ్మను ఎక్కువగా తంగేడు పూలు, ఉమ్మెత్త పూలు, ఆకులతో కూర్చేవారు. ప్రొద్దుటే మా అన్నదమ్ములు, ఇళ్లలో ఉండే పాలేర్లు పొలాల వైపు వెళ్లి పొలం గట్ల వెంట ఉండే తంగేడు పూలు, ఉమ్మెత్త పూలు, వాటి కొమ్మలు, మిరప తోటలలో మధ్య మధ్యలో వేసే బంతిపూలు తీసుకుని వచ్చేవారు. వాటితోపాటు ఇంట్లో పూచే మెరూన్ రంగుతో వెలిగిపోయే సీతమ్మ వారి జడ బంతిపూలు, ఇవన్నీ కలిపి కూర్చడానికి ప్రత్యేకమైన ప్రతిభ కలిగిన వారి గర్వంగా చూసే చూపులుబీ కూర్చిన బతకమ్మల చుట్టూ తిరుగుతూ" ఒక్కొక్క పువ్వేసి చందమామ, ఒక్క ఝాము అయే చందమామ, శివుడేల రాడాయే చందమామ, శివ పూజ వేళాయే చందమామ" అంటూ ఆడి పాడే ప్రతి ఆడపిల్ల ఒక పార్వతి దేవి లాగానే కనిపించేది. ఈ రోజుల్లో కూడా బతుకమ్మలను బంతి, చామంతి, గులాబీ పూలతో భారీగానే చేస్తున్నారు. చూడటానికి చాలా బాగుంది. కానీ రాజకీయ పార్టీల వారీగా, కులాల వారీగా ఆఖరుకు వీధుల వారీగా విడిపోయి పండుగలు చేస్తున్నారు. ఇదివరకు దేవీ నవరాత్రులు అంటే ఎవరి ఇళ్లల్లో వారు మామూలుగా పూజ చేసుకొని అమ్మవారి గుడి కెళ్ళి అందరూ కలుసుకొని సందడి చేసేవారు. గతంలో పండుగ అంటే ఇల్లు కడుక్కొని- అలుక్కొని, ముగ్గులేసుకుని ఇంట్లో అందరూ మంగళ స్నానం చేసి ఈ పండుగకే కొనుక్కున్న కొత్త బట్టలో లేదా అంతకు ముందు వచ్చిన పండుగకు కొనుక్కొని వేసుకుని దాచుకున్న కొత్త బట్టలో కట్టుకొని సాయంత్రం గుడికో, దగ్గరి బంధువుల ఇళ్లకో వెళ్లడం జరిగేది. అంటే బడి లాగానే గుడి కూడా పల్లెను ఏకం చేసేది. ఇప్పుడు దేవీ నవరాత్రులు అయినా, వినాయక చవితి అయినా విగ్రహాలతో మొదలై వినాయకునికి పెట్టే లడ్డు దగ్గరినుండి అమ్మవారికి పెట్టే చీరాల వరకు పోటీ తత్వంతోనే చేస్తున్నారు. నాకు తెలిసీ దేవీ నవరాత్రులకు వీధుల్లో అమ్మవారి విగ్రహం పెట్టడం అనేది గడచిన ఐదు ఆరు సంవత్సరాల నుండే మొదలైంది. వినాయక చవితికి కూడా చిన్న చిన్న మట్టి విగ్రహాలను ఇంట్లోనే పెట్టుకుని చదువుకునే పిల్లలు పుస్తకాల మీద పసుపుతో ఓం అని రాసుకొని వినాయక వ్రతకల్పం ఒకరు చదువుతుంటే ఇంట్లో అందరూ విని, ఉండ్రాళ్ళు కుడుములు తింటూ సాయంత్రం ఇళ్లలోనే ఉండే బావుల్లో నిమజ్జనం చేసేవారు. స్వాతంత్ర్య ఉద్యమం అప్పుడు పూణేలో మొదలైన గణేష్ చతుర్థి ఉత్సవాలు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోని హైదరాబాదులో ఘనంగా జరగటం మొదలైంది. తరువాత క్రమంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. అలాగే శ్రీరామనవమి రోజు సంపన్నులతో సహా ఊరంతా తాటాకు పందిళ్ళ కింద కూర్చొని రాముల వారి పెళ్లి చూసి అక్కడ పెట్టే వడపప్పు కొబ్బరి కలిపి చేసే ప్రసాదాన్ని తిని పానకం తాగేవారు.

# ఘనంగా సన్మానం





స్టేషన్ ఘనపూర్ తెలంగాణ ముచ్చట్లు : జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని తానేదార్పల్లి గ్రామంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నుకోబడి రేపు 14వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్న మాచర్ల కుమారస్వామి ని మాచర్ల బ్రదర్స్ ఘనంగా సాల్వాతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాచర్ల రంజిత్ మాట్లాడుతూ మా వంశంలో మా యొక్క పెద్ద అన్న కుమారస్వామి తనను స్టేషన్ ఘనపూర్ మార్కెట్ డైరెక్టర్ గా ప్రకటించడం మాకెంతో సంతోషము గనుక అందుకే మాచర్ల వంశము నుండి మా అన్నను సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల యాదయ్య గౌడ్, ఎల్ల గౌడ్, సత్తయ్య గౌడ్, మొగిలి గౌడ్, సారయ్య గౌడ్, ఉప్పలయ్య గౌడ్, సాయి గౌడ్, (మాచర్ల బ్రదర్స్) రాజు ప్రవీణ్ సుమన్, హరీష్, రంజిత్, శేఖర్, భాను, రంజిత్ సతీష్, చందు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారెడ్డి, ఆర్ఎంపి ఉడుత బిక్షపతి, కృష్ణంరాజు హరీష్ రెడ్డి, ఉబ్బని నవీన్, పగిడిపల్లి వెంకటేష్, ఆకుల చంద్రమౌళి, వంగపండ్ల సురేష్, నిపున్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారీగా విలేకరులు కావలెను.

94936 69669, 9391230209


# నేడు మద్యం షాపుల దరఖాస్తు లాటరీ విధానం

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : గుంటూరు జిల్లా లో మద్యం షాపులకు దరఖాస్తు చేసుకున్న వారు 14వ తేదీ ఉదయం ఏడు గంటలకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో లాటరీ నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ లాటరీ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. పల్నాడు జిల్లాలో కూడా అదే రోజు ఉదయం ఏడు గంటలకు టౌన్ హాల్లో లాటరీ విధానం కొనసాగుతుందని చెప్పారు.గుంటూరులో 127 షాపులకు 4448 అప్లికేషన్లు, పల్నాడు జిల్లాలో 127 షాపులకు 2638 అప్లికేషన్లు వచ్చినట్లు తెలిపారు. మంగళగిరి పరిధిలో అత్యధిక అప్లికేషన్లు వచ్చాయని, మాచర్ల పరిధిలో అతి తక్కువ అప్లికేషన్లు వచ్చాయని వెల్లడించారు. ఈ అప్లికేషన్ల ద్వారా గుంటూరు ,పల్నాడు జిల్లాలలో ప్రభుత్వానికి 141 కోట్లు ఆదాయం వచ్చింది అన్నారు. మద్యం షాపులకు దరఖాస్తు చేసుకున్న వారు ఉదయం 7 గంటలకే లాటరీ జరిగే ప్రదేశానికి రావాలని కోరారు. లాటరీ లో మద్యం షాపు దక్కించుకున్న వారు 1/6 పేమెంట్ చేయాలని,లైసెన్స్ అక్కడే జారీ చేయడం జరుగుతుంది అన్నారు.

# వైసీపీ దోస్తీకి గుడ్ బై చెప్పిన రాపాక వరప్రసాదరావు

పార్టీ పెద్దలకు తెలిజేసినట్లు ఆయన వెల్లడించారు. దీంతో వైసీపీకి ఆయన భారీ షాక్ ఇచ్చినట్లు అయ్యింది. తాను జనసేన తరఫున గెలిచినప్పటికీ ఫ్యాన్ పార్టీకి ఇన్నాళ్లూ అనుకూలంగా పని చేశానని, అయినప్పటికీ తనకి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన మీడియా ఎదుట వాపోయారు.ఐదేళ్లపాటు కష్టపడి వైసీపీ పెద్దలు చెప్పిన ప్రతి పనినీ చేసినా 2024 ఎన్నికల్లో తనకు రాజోలు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా తనకు ఇష్టలేకపోయిన ఎంపీగా నిలబెట్టారని ధ్వజమెత్తారు. రాజోలు నియోజకవర్గంలో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ద్వారా ఎంతో కష్టపడ్డానని, అయినా తనకు కాకుండా గొల్లపల్లి సూర్యరావుకి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని రాపాక మండిపడ్డారు. ఈ విషయం తనను ఎంతో కలచివేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఇచ్చిన మరో హామీ నెరవేర్చిన మంత్రి లోకేష్

చాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అనంతపురంలో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంతిని నిర్వహిస్తారు. ప్రభుత్వం తరఫున ముఖ్య అతిథిగా మంత్రి సవిత పాల్గొంటారు. కాగా యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీల్లో మొదటి హామీ చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యంలో (సెప్టెంబర్ 20న) కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. సెంటర్‌ను పరిశీలించిన లోకేష్.. రోగులతో మాట్లాడారు. అలాగే 30 పడకల ఆస్పత్రిని, ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. యువగళాన్ని అడ్డుకునేందుకు గత ప్రభుత్వం యత్నించిందని, కుట్రను ఛేదించుకుంటూ యువగళం యాత్ర సాగిందని లోకేశ్ వ్యాఖ్యానించారు. సామాజిక పెన్షన్లను ఒకేసారి రూ.4 వేలకు పెంచామని, రాష్ట్రానికి పెట్టుబడులతో పాటు పరిశ్రమలను తీసుకొస్తున్నామన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సెంటర్లను ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్నామన్నారు. దీంతో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వస్తే దశల వారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని జగన్ అన్నారని, అది అమలు చేయకపోగా.. రాజారెడ్డి రాజ్యాంగం తీసుకొచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని మంత్రి లోకేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై దొంగ కేసులు పెట్టారని, జైల్లో పెట్టించారని విమర్శించారు. తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా 23 కేసులు పెట్టారని, ఫేక్ జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని దుయ్యబట్టారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను రద్దు చేశారని, అడుగడుగునా జగన్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తిరుమల లడ్డూలో కూడా నాణ్యత లేకుండా చేశారని లోకేష్ మండిపడ్డారు.

# ఏపీ వ్యాప్తంగా మద్యం దుకాణాలకు 89,882 దరఖాస్తులు

యి. ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం దుకాణాలకు ఏకంగా 5,800 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా పరిధిలో ప్రతి షాపునకూ 50నుంచి 51 దరఖాస్తులను టెండర్ దారులు దాఖలు చేశారు. అనంతపురం జిల్లాలో 12 దుకాణాలకు అతి తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో వీటిని పునఃపరిశీలించాలని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఈసారి విదేశాల నుంచీ ఆన్‌లైన్‌లో మద్యం దుకాణాలకు దరఖాస్తులు పెద్దఎత్తున వచ్చాయి. అయితే టెండర్ల దాఖలులో భారీఎత్తున ఏర్పడిన మద్యం సిండికేట్లు.. మొదట్లో దరఖాస్తులు పెద్దగా పడకుండా ప్రయత్నాలు చేశారు. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ స్థాయిలో మద్యం దుకాణాల కోసం అప్లికేషన్లు రావడం ఇదే తొలిసారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్తున్నారు. అక్టోబర్ 14న మద్యం దుకాణాల కేటాయింపు కోసం ఎక్సైజ్ అధికారులు లాటరీ నిర్వహిస్తారు. అందులో మద్యం షాపులు వచ్చిన వారికి ఈనెల 15న దుకాణాలు అందజేస్తారు. దీంతో ఈనెల 16నుంచి నూతన మద్యం విధానం ఏపీలో అమల్లోకి వస్తుంది. అన్ని రకాల బ్రాండ్లకు చెందిన చీప్ లిక్కర్‌ను రూ.99కే అందివ్వనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇప్పటికే తెలిపింది. అలాగే దేశంలో తయారైన విదేశీ మద్యం బాటిళ్లు ఎమ్మార్పీ ధరను చిల్లర లేకుండా సర్దుబాటు చేసేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు విధించనున్నారు.

# వరంగల్‌లో భగ్గుమన్న కాంగ్రెస్ వర్గ విభేదాలు.. పరిస్థితి ఉద్రిక్తం..

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య ఫ్లెక్సీ వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ధర్మారంలో మంత్రి కొండా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో రేవూరి ఫొటో లేదంటూ ఆయన వర్గీయులు వాటిని చింపివేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తమ అభిమాన నేత మంత్రి కొండా ఫ్లెక్సీలు చింపివేయడంపై ఆమె అభిమానులు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. భారీగా చేరుకున్న నేతలు, కార్యకర్తలంతా వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారి ధర్మారం వద్ద రాస్తారోకో నిర్వహించారు.రేవూరి ప్రకాశ్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే రేవూరి తమపై అక్రమ కేసులు పెట్టించి వేధిస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. కొండా వర్గీయుల ధర్నాతో వరంగల్- నర్సంపేట రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా ఉమ్మడి జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో గీసుగొండ పోలీస్ స్టేషన్‌కు మంత్రి కొండా, సీపీ అంబర్ కిషోర్ ఝూ చేరుకున్నారు.

# తిరుమలలో టీటీడీ ఈవో శ్యామలరావు మీడియా సమావేశం

తిరుమల, తెలంగాణ ముచ్చట్లు : శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో అన్నమయ్య భవనంలో సమావేశమైన ఈవో, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశాం. 15 లక్షల మందికి వాహన సేవలను తిలకించేలా బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేశాం. 3.5 లక్షల మంది గరుడ సేవను వీక్షించారు. బ్రహ్మోత్సవాల పై భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఒక ప్రణాళిక బద్ధంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చేశాం. గత అనుభవాల దృష్టి ఉంచుకొని ఒక సూక్ష్మ ప్రణాళికను రూపొందించాం. సిఎం పట్టు వస్త్రాలు సమర్పించిన రోజున సూక్ష్మ ప్రణాళిక వివరించాం. సిఎం చంద్రబాబు కూడా మాకు కొన్ని సలహాలుచ్చారు. అన్ని విభాగాల అధికారుల సమన్వయం చేసుకొని భక్తులకు సంతృప్తికరంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేశాం. బ్రహ్మోత్సవాల్లో 4 లక్షల నీటి బాటిళ్లను సరఫరా చేశాం. గరుడ సేవ రోజున ఆర్టీసీ బస్సుల ద్వారా 2800 ట్రిప్స్ ద్వారా భక్తులు తిరుమల చేరుకున్నారు. 15 లక్షల మంది వాహన సేవలను తిలకించారు. ఆలయంలో నైవేద్యాలు 3.20 లక్షల మంది స్వీకరించారు. బ్రహ్మోత్సవాల్లో 30 లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ దీపాలంకరణలు,ఫల పుష్ప ప్రదర్శన శాల,కళాబృందాల వంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పారిశుధ్యం కోసం ఎక్కువ సిబ్బందిని వాడుకొని పరిశుభ్రంగా తిరుమలను ఉంచాం. బ్రహ్మోత్సవాల్లో 6 లక్షల మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 26 కోట్లు హుండీ ద్వారా ఆదాయం వచ్చింది. బ్రహ్మోత్సవాల్లో 8 రోజులగాను 475 లక్షల గ్యాలన్ల నీటిని వాడాం. గత ఏడాది ఏడాదితో పోల్చితే అధిక సంఖ్యలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భక్తులు తిరుమలకు వచ్చారు.

# సీఎం అభ్యర్థి ఎవరో ముందు వాళ్లను తేల్చుకోనీయండి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉద్ధవ్ థాకరే అన్నారు. ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యపై షిండే ప్రభుత్వం చర్యలు అనేక అనుమానాలకు తావిస్తున్నానని థాకరే ఆరోపించారు. ఇంతవరకూ ఎవరిని అరెస్టు చేశారో తెలియదని, విపక్ష నేతల కదలికలపై నిఘా వేయడమే కానీ నేరస్థులపై ఎలాంటి నిఘా లేదన్నారు.

# పట్టాలు తప్పిన లోకల్ ట్రైన్

జరుపుతున్నట్టు చెప్పారు. దీనికి ముందు, గత శుక్రవారం రాత్రి తమిళనాడులోని చెన్నై శివారులో రైలు ప్రమాదం చోటు చేసుకుంది. తిరువళ్లూరు సమీపంలోని కావరిపెట్టై వద్ద ఆగి ఉన్న గూడ్స్ రైలును ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు సంబంధించిన రెండు బోగీలు దగ్ధమయ్యాయి. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.

# ప్రశాంతంగా దసరా ఉత్సవాలు విజయవంతం

- సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా..
- కమాండ్ కంట్రోల్ నుంచి జిల్లా కలెక్టర్ సృజన, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పర్యవేక్షణ..
- 2024 దసరా ఉత్సవాల్లో విజయవంతంగా పోలీసు,రెవెన్యూ, ప్రభుత్వ శాఖల పూర్తి సమన్వయంతో





విజయవాడ ఇంద్రకీలాద్రి, తెలంగాణ ముచ్చట్లు : విజయవాడలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఇంద్రకీలాద్రిపై వేంచేసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడమే కాకుండా, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దసరా ఉత్సవాల్లో ఎక్కడ ఏటువంటి అవాంఛనియ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు,రెవెన్యూ, కార్పొరేషన్ ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వ్యవహరించాయి. మూలా నక్షత్రం రోజున పెద్ద సంఖ్యలో అమ్మవారి గుడికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ముందస్తు చర్యల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులందరికీ అమ్మవారి దర్శనం అయ్యే విధంగా చర్యలు...అకస్మాత్తుగా వేలాదిమంది భవాని భక్తులు ఊహించని రీతిలో తరలి రావడంతో డ్రోన్ల సహాయంతో భవాని భక్తుల రాకను గమనించిన పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, హుటాహుటిన ఆక్టోపస్, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ బలగాలను రంగంలోకి దింపి భవాని భక్తులను కంపార్ట్మెంట్లుగా హోల్డ్ చేసి వారిని వినాయకుడు గుడి వద్ద క్యూలైన్ల ద్వారా పంపించారు. భక్తుల దర్శనానికి కొంత ఆలస్యమైనప్పటికీ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇతర బలగా లు మరియు ఇతర ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలతోటి చాలా చాకచక్యంగా వ్యవహరించి టెక్నాలజీని ఉపయోగించుకుని కమిషనర్ రాజశేఖర్ బాబు తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఎప్పటికప్పుడు పోలీసు సిబ్బందితో వారి కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ, భక్తులతో ఎలా మెలగాలి అని వారందరినీ సమన్వయ పరుస్తూ 24 గంటల పాటు మూడు షిఫ్టులు ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ఎక్కడ రాజీ పడకుండా అంకితభావంతో పనిచేసి సేవలు అందించేలా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కృషి అభినందనీయం. ఈ దసరా ఉత్సవాల్లో ఏ ప్రాంతంలోనూ ఏ ఒక్క చోట భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భక్తుల కి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రతిష్ట ని ప్రభుత్వ యంత్రాంగం గుర్తించి పూర్తిగా ఈ దసరా ఉత్సవాల పది రోజులు అమ్మవారి సేవలో విధి నిర్వహణ చేశారు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ సృజన, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర కమాండ్ కంట్రోల్ నుంచి ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల ద్వారా పరిశీలించడంతోపాటు కెమెరా లు లేని ప్రాంతంలో డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆలయ క్యాతిని దృష్టిలో పెట్టుకొని ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ను భవాని దీక్షలకు ప్రత్యేక వసతులు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ దసరా ఉత్సవాల లో పాలు, మంచినీరు, వాటర్ బాటిళ్లు తదితర విశేష సేవలు నిరంతరం కొనసాగించారు. ఏ ఒక్క భక్తుడి మనోభావాలు గాయపడకుండా అందరికీ అమ్మవారి దర్శనం త్వరగా ఏర్పాటు చేయడంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ కృషి అభినందనీయం.

# ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరల సవరణ పైన గజెట్ జారీ

## - ఏ బాటిల్ ధర ఎంత కింద చూడగలరు??

ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ఖరారు చేసింది. రిటైల్ దుకాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 16వ తేదీ నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. ఇదే సమయంలో ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరల సవరణ పైన గజెట్ జారీ చేసింది. ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధరపై అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ సవరణ చేసింది.

**ప్రివిలేజ్ ఫీజు వసూలు**

కూటమి ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం విధానం ఈ నెల 16 నుంచి అమలు కానుంది. ఇప్పటికే కొత్త షాపులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసారు. భారీ స్థాయిలో టెండర్లు దాఖలయ్యాయి. లాటరీ పద్దతితో దుకాణాలు ఖరారు చేసి..ఈ నెల 16వ తేదీ నుంచి అమ్మకాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో ప్రభుత్వం తాజాగా భారత్ లో తయారయ్యే విదేశీ మద్యం ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధరపై అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ సవరణ చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద ఎమ్మార్పీ ధరలో చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**ధరల పై క్లారిటీ**

ఏదైనా ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధర రూ 150.50 గా ఉంటే..ఆ దానిని రూ 160 వసూలు చేయనున్నారు. ఈ మేరకు ప్రివిలేజ్ ఫీజు అదనంగా పెంచింది. క్వార్టర్ బాటిల్ ధర 90.50గా ఉంటే ఏపీఎఫ్ కలిపి దాని ధర 100 రూపాయలు అవుతుంది. అయితే, క్వార్టర్ మద్యం ధర రూ 99 గా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో, రూ 100 ధరగా ఉంటే అందులో రూపాయిని మినహాయించి రూ 99కే విక్రయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మద్యం దుకాణాల టెండర్లకు ముగిసే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 89,643 వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, గడువు ముగిసే సమయానికి చాలా చోట్ల దరఖాస్తుదారులు లైన్లలో వేచి ఉండడం, కొందరు వ్యాపారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవడంతో మొత్తం దరఖాస్తులు 90 వేల దాటొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**అందుబాటులో అన్ని బ్రాండ్లు**

దరఖాస్తుల ద్వారా ప్రభుత్వం రూ 2 వేల కోట్ల మేరకు ఆదాయం సమకూరుతుందని అంచనా వేసారు. అయితే, రూ.1800 కోట్లపైనే ఖజానాకు ఆదాయం వచ్చిందని చెబుతున్నారు. ఇప్పటికే దాఖలైన టెండర్లను ఈ నెల 12,13 తేదీలలో పరిశీలన చేయనున్నారు. 14వ తేదీన జిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీ తీసి టెండర్ ఖరారు చేయనున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రైవేటు మద్యం షాపులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని బ్రాండ్ల మద్యం తిరిగి అన్ని దుకాణాల్లోనూ అందుబాటులోకి రానుంది.

# గురజాడలో ఆకట్టుకున్న సాంఘిక నాటికలు



విజయనగరం, తెలంగాణ ముచ్చట్లు : విజయ నగరం ఉత్సవాల్లో భాగంగా గురజాడ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సాంఘిక నాటికలు, పౌరాణిక నాటక ఘట్టాలు, ఏకపాత్రాభిన యాల ప్రదర్శన ఆద్యంతము ఆకట్టుకుంది. ఈ వేదిక ఇంచార్జ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.మురళీకృష్ణ, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ నూకరాజు, జిల్లా ఆడిట్ అధికారి అరుణకుమారి, ఉత్సవ కమిటీ సభ్యులు విజ్జపు ప్రసాద్ ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉత్సవాల్లో తొలిరోజు ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు, అందరూ మహిళా నటీమణులతో విజయ సూర్య ఆర్ట్స్ వారి కన్యాశుల్కం నాటక ప్రదర్శన, భీమశెట్టి బాబాజీ, సుభద్రమ్మ కళానికేతన్ వారి ఆడిషన్, నాటకశాల వారి ఆ రోజుకోసం, విజయహేల వారి తేరే నామ్, శ్రీదేవి దండు మారమ్మ ఆర్ట్స్ వారి ప్రవృద్ధాశ్రమం, స్వామి క్రియేషన్స్ యువరానర్, పీ.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ కళాకారులచే గయోపాఖ్యానం యుద్ధఘట్టం, మోహన్ దాస్, నారాయణరావుల చే శ్రీకృష్ణ రాయబార ఘట్టం పడక సీను, వి. మహేష్ బాబు, సిహెచ్ ఉమాదేవి చే హరిచంద్ర ఘట్టం కాటిసీను ప్రదర్శించి ఆహుతులను అలరించారు.

# హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాంగ్ రేప్ బాధితులను పరామర్శించిన మంత్రి సవితమ్మగారు

- గత ప్రభుత్వం వైఫల్యాల కారణంగానే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి
- ఏపీ ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోపుతోంది మంత్రి సవితమ్మ గారు
- పార్టీ ,తన రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న వైసిపి వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం మాకులేదని కౌంటర్ ఇచ్చిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం నల్ల బొమ్మిని పల్లి గ్రామ సమీపంలోఉపాది కోనం వలన వచ్చిన కుటుంబంపై దుండగుల చేతిలో అత్యాచారానికి పాల్పడ్డ అత్త మరియు కోడలు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి సవితమ్మ గారు అధైర్య పడకండి మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని పరార్శించారు. అనంతరం మీడియా తో మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ ఈ ఘటన పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వగలపూడి అనిత స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అంతా సీరియస్ గా తీసుకున్నామని . అమాయక మహిళలపై అతి దారుణమైన చర్య జరిగింది,గత ప్రభుత్వం వైఫల్యాల కారణంగానే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.గత ఐదేళ్లలో గంజాయిని ప్రోత్సహించింది ఎవరో అందరికీ తెలుసునని గంజాయి వల్ల యువత పెడదారి పడుతోంది.ఏపీ ప్రభుత్వం గంజాయి పై ఉక్కు పాదం మోపుతోందని మంత్రి సవితమ్మ తెలియచేసారు. అదేవిధంగా ఘటన జరిగి 24 గంటలు గడవకనే పోలీస్ లు నిందితులను పట్టుకున్నారని మొత్తం 6 గురు నిందితులు ఘటనలో ఉన్నారని వారంతా గంజాయికి అలవాటు పడినవారని అనేక కేసుల్లో నిందితులుగా ఉండి, జైళ్లకు కూడా వెళ్ళొచ్చారని పోలీసుల విచారణలో తెలుస్తున్నాయని మంత్రి సవితమ్మ తెలియచేసారు. ఘటనలో పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పార్టీ ,తన రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న వైసీపీ వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం మాకులేదని కౌంటర్ ఇచ్చిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట ఆంజినప్ప గారు, రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ ,హిందూపురం పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు...

# కన్నుల పండుగగా ఎం. కోటపాడు దుర్గమ్మ అణుపు మహోత్సవం

మాడుగుల, తెలంగాణ ముచ్చట్లు : దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిది రోజులుపాటు భవాని మాల ధరించిన భక్తులు దుర్గ దేవి అమ్మవారిని రోజుకు ఒక్క అలంకరణ చేసి భక్తి శ్రద్ధలతో పూజించారు.చివరి రోజు మండలం లోని ఎం. కోటపాడు ఎం. కె వల్లాపురం గ్రామాల్లో స్థానిక దుర్గాదేవి పీఠం గౌరవ అధ్యక్షులు గురు భవాని సేనాపతి కొండలరావు పర్యవేక్షణలో దుర్గాదేవి అనుపు మహోత్సవం భవాని మాల ధారణ చేసిన భక్తులు యువత ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని ట్రాక్టర్ పై ఊరేగించారు.నేల వేషాలు, మందుగుండు సామాగ్రి, మంగళ వాయిద్యాలు నడుమ దుర్గ దేవి అనుపు మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో ఎం.కోటపాడు సర్పంచ్ సేనాపతి శేషఫణి. ఎం.కె వల్లాపురం సర్పంచ్ కోట్ని లక్ష్మి, ఉప సర్పంచులు సేనాపతి గంగాధర్, కరణం రాము, మాజీ సర్పంచ్ కోట్ని శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# హీరోయిన్‌తో నారా రోహిత్ నిశ్చితార్థం



టాలీవుడ్ లో యువహీరోలంతా ఒక్కొక్కరుగా బ్యాచిలర్ షిప్ వదిలేసి, ఫ్యామిలీమ్యాన్‌లుగా మారుతున్నారు. నితిన్, నిఖిల్, రానా ఇలా యువహీరోలంతా పెళ్లితో ఫ్యామిలీ లైఫ్‌లో సెటిలయ్యారు. ఇప్పుడు నారా రోహిత్ వంతు. ప్రతినిధి 2లో చివరిగా కనిపించిన నారా రోహిత్, తన బ్యాచిలర్ లైఫ్ నుంచి సైలెంటుగా మరలుతున్నారు. ఈ రోజు ఎలాంటి మీడియా ప్రచారార్భాటం లేకుండా అతడికి నిశ్చితార్థం అయింది. నారా రోహిత్ కాబోయే భార్య శిరీష (సిరీ లెల్లా). ప్రతినిధి 2 లో అతడి సరసన కథానాయికగా నటించింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో నిశ్చితార్థం ప్రైవేట్ వ్యవహారంగా ముగిసింది. నారా రోహిత్ తల్లిదండ్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయుడు, ఎంఎల్ఏ కం హీరో నందమూరి బాలకృష్ణల సమక్షంలో అతడు శిరీష వేలికి ఉంగరం తొడిగారు. ఈవెంట్ నుండి కొన్ని ఫోటోలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ లో వివాహం జరగనుందని సమాచారం. శిరీష పల్నాడు అమ్మాయి. రోహిత్ తనకు 10 సంవత్సరాలుగా స్నేహితుడు అని తెలిసింది. వృత్తిపరంగా చూస్తే.. నారా రోహిత్ బాణం సినిమాతో కథానాయకుడు అయ్యాడు. ఆ తర్వాత పరశురామ్ దర్శకత్వం వహించిన సోలో సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ప్రతినిధి - ప్రతినిధి 2 అతడికి మంచి పేరు తెచ్చాయి. ప్రస్తుతం సుందరకాండ విడుదల కోసం ఎదురుచూస్తున్నాడు. అయితే కొత్త విడుదల తేదీ ఇంకా పెండింగ్‌లో ఉంది.

# బుట్ట బొమ్మ స్పెషాలిటీ అదే..!




బుట్ట బొమ్మ పూజా హెగ్డే సినిమాల పరంగా కాస్త వెనకపడినట్టు అనిపించినా మళ్లీ వరుస ఛాన్సులతో అదరగొట్టేస్తుంది. మొన్నటిదాకా తెలుగులో సూపర్ ఫాం కొనసాగించిన ఈ అమ్మడు సడెన్ గా వెనకపడింది. దాని వెనక రీజన్స్ ఏవైనా సరే పూజా బేబీని ఆడియన్స్ బాగా మిస్ అవుతున్నారు. పూజా హెగ్డే తొలి సినిమా మూగమూడి అప్పటికే మోడల్ గా చేస్తూ వస్తున్న అమ్మడిని మిస్ ఇండియా 2009 పోటీల్లో పాల్గొన్నది. ఆ తర్వాత మోడల్ గా కొనసాగుతుండగా మూగమూడి ఛాన్స్ వచ్చింది. ఇక మరోపక్క తెలుగులో ఒక లైలా కోసం అవకాశాన్ని అందుకుంది. మొహెంజోదారో తో బాలీవుడ్ లో స్టార్ ఛాన్స్ అందుకుంది అమ్మడు. హృతిక్ రోషన్ తో అవకాశం ఆమె కెరీర్ కి ప్లస్ అవుతుంది అనుకుంటే ఆ సినిమా వల్ల అనుకోని విమర్శలు ఎదుర్కొంది పూజా హెగ్డే. పేరెంట్స్ ది కర్ణాటక అవ్వడం వల్లే సౌత్ సినిమాల్లో కంఫర్ట్ గా నటిస్తున్నానని చెప్పింది పూజా హెగ్డే. తెలుగులో అమ్మడికి దువ్వాడ జగన్నాథం సినిమాతో తొలి హిట్ దక్కింది. ఇక ఆ తర్వాత అమ్మడి కెరీర్ లో వెనక్కి చూసుకోలేనంత బిజీ అయ్యింది. వరుస స్టార్ ఛాన్సులు పూజాని స్టార్ క్రేజ్ తెచ్చుకునేలా చేయగా రాధే శ్యాం ఫ్లాప్ తో మళ్లీ అమ్మడికి బ్యాడ్ లక్ మొదలైంది. అటు కోలీవుడ్ లో కూడా బీస్ట్ యావరేజ్ గా నిలవడం వల్ల అక్కడ మరో ఛాన్స్ రాబట్టలేకపోయింది. లాస్ట్ ఇయర్ సల్మాన్ ఖాన్ తో చేసిన కిసి కా భాయ్ కిసి కి జాన్ సినిమా కూడా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడు మరింత డీలా పడింది. ఐతే కొద్దిపాటి గ్యాప్ తర్వాత పూజా హెగ్దే మళ్లీ వరుస ఛాన్సులు అందుకుంటుంది. ఇప్పటికే సూర్య 44లో హీరోయిన్ గా అవకాశాన్ని దక్కించుకున్న అమ్మడు ఈమధ్యనే విజయ్ 69వ సినిమా ఆఫర్ కూడా అందుకుంది. పూజా హెగ్దే లాంటి హీరోయిన్ సినిమాలో ఉంటే గ్లామర్ షోకి ఎలాంటి డౌటు ఉండదు. అందుకే అమ్మడిని అభిమానించే ఫ్యాన్స్ చాలామంది ఉంటారు. సినిమాలతోనే కాదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా పూజా హెగ్దే అదరగొట్టేస్తుంది. లేటేస్ట్ గా తన బర్త్ డే నాడు వైట్ గౌనులో తన థై షోతో అదరగొట్టేసింది అమ్మడు. బ్లాక్ గాగుల్స్, చేతులో స్టైలిష్ హ్యాండ్ బ్యాగ్ తో పూజా లుక్స్ క్రేజీగా ఉన్నాయి. ఈ బుట్ట బొమ్మ పుట్టినరోజు సందర్భంగా అమ్మడు మరిన్ని సినిమా ఛాన్సులు అందుకోవాలని కోరుతూ హ్యాపీ బర్త్ డే పూజా హెగ్దే అని చెప్పేద్దాం.

# వీరమల్లు అగ్ని బాణాలు.. స్టన్నింగ్ లుక్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా హరిహర వీరమల్లుపై అంచనాలు అయితే గట్టిగానే ఉన్నాయి. విడుదల విషయంలో జాప్యం జరుగుతున్నా కూడా మేకర్స్ ఇస్తున్న అప్డేట్స్ తో సినిమాపై బజ్ అస్సలు తగ్గడం లేదు. పవన్ కళ్యాణ్ ఈ చిత్రంలో ఒక చారిత్రక యోధుడి పాత్రను పోషిస్తున్నారు. హరిహర వీరమల్లు అనే పేరుకు తగ్గట్టుగా, ఈ సినిమా సామ్రాజ్యవాదులు మరియు వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఒక సామాన్యుడు చేసిన అలుపెరగని పోరాటాన్ని చూపుతుంది. ఇక సినిమాలో ఒక వార్ ఎపిసోడ్ ను హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ నిక్ పావెల్ సారధ్యంలో చిత్రీకరించారు, ఇందులో 400 - 500 మంది ఆర్టిస్టులు పాల్గొన్నారు. సినిమాకు సంబంధించి లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, అక్టోబరు 14 నుంచి సినిమా కొత్త షెడ్యూల్ మొదలవుతోంది, మరియు నవంబర్ 10 నాటికి పూర్తిస్థాయి షూటింగ్ పూర్తి చేయాలని చిత్ర యూనిట్ యోచిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టు 2025 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఇక లేటెస్ట్ గా మేకర్స్ స్పెషల్ స్టిల్ విడుదల చేశారు. ఈ స్టిల్ చూసిన అభిమానులంతా రివల్యూషనరీ యోధుడిని చూసినట్లుగా భావిస్తున్నారు. ఫోటోలో పవన్ కళ్యాణ్ తన చేతిలో వున్న విల్లు నుండి మూడు అగ్నితో కూడిన భాణాలను విసురుతూ దృఢంగా నిలబడ్డారు. ఈ స్టిల్ పవన్ కళ్యాణ్ అభిమానులలో మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, పవన్ కళ్యాణ్ స్వయంగా ఒక పాటను ఆలపించారు. తెలుగులో ఈ పాటను ఆయన పాడగా, ఇతర భాషలలో ఇతర ప్రముఖ గాయకులు పాడారు. ఇది పవన్ అభిమానులకు ఒక అదనపు ట్రీట్‌గా నిలవనుందట. మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్న ఈ సంగీతం ప్రపంచస్థాయి ప్రమాణాలను కలిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# ఆలియా వింత సమస్యతో భర్తకు చిక్కులు?



అందమైన కథానాయిక- ఇస్మార్ట్ హీరో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. డేటింగ్ సమయంలో పెళ్లిలో కాబోయే భార్య గురించిన ఒక రహస్యం తనకు ఎంతమాత్రం తెలీదు. కానీ పెళ్లయ్యాక అసలు విషయం తెలిసింది. ఆమెకు ఒక వింతైన అనారోగ్య సమస్య ఉంది. ఆ సమస్య కారణంగా కొన్ని చిక్కులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ హీరోకి అర్థమైంది. అయినా విధిని మార్చలేడు గనుక.. ఆ వింతైన అనారోగ్య సమస్యను అర్థం చేసుకుని భార్యకు అవసరమైన విధంగా సహకరిస్తున్నాడు. అసలు ఈ ఎపిసోడ్ లో వింతైన సమస్య ఎదుర్కొంటున్న హీరోయిన్ ఎవరో చెప్పాల్సిన పని లేదు. ది గ్రేట్ ఆలియాభట్. భర్త రణబీర్ కపూర్ తనను ఎంతో అర్థం చేసుకుని సహకరిస్తున్నాడు. ఈ విషయాన్ని తాజాగా కరిష్మా కపూర్‌తో పాడ్ కాస్ట్ లో ఆలియా భట్ స్వయంగా తెలిపింది. తనకు ఓ వింత సమస్య ఉందని, హైపర్ టెన్షన్ తో చాలా ఇబ్బంది పడుతుంటానని ఆలియా చెప్పింది. ఓసారి తమ కుమార్తెతో కలిసి రణబీర్ ఒక ఫోటో దిగుదామని ఆలియాను కోరాడు. కానీ దానికి ఆలియా చాలా కంగారు పడిపోయింది. తాను అలా కంగారు పడిపోవడానికి ప్రత్యేకించి కారణం ఏదీ లేదు. అయినా కంగారు పడింది. 2023 క్రిస్మస్ సమయంలో బయట లంచ్ కోసం వెళ్లినప్పుడు ఆలియాకు ఈ పరిస్థితి ఎదురైందట. తమ కుమార్తెకు రాహా అని పేరు పెట్టాక మీడియాకు పరిచయం చేయాలని భావించారు. కానీ చేయలేదు.. దానికి కూడా ఆలియా చాలా టెన్షన్ కి గురైందట. ఇది నిజంగా కనిపించనంత పెద్ద సమస్య. అయినదానికి కాని దానికి కంగారు పడే తత్వం తనది. కానీ రణబీర్ తనను అర్థం చేసుకున్నాడు. తనకు ఉన్న అనారోగ్యం గురించి ముందే తెలుసు గనుక ఆ సమయంలో టాపిక్ మార్చేసి ఏవేవో మాట్లాడాడు అట. ఈ విషయాలన్నీ తాజా పాడ్ కాస్ట్ లో ఆలియా భట్ వెల్లడించింది. ఆర్.ఆర్.ఆర్ , రాజీ, గంగూభాయి కతియావాడీ లాంటి చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో చెరగని ముద్ర వేసిన ఆలియా వ్యక్తిగత జీవితం ఎంత సమస్యాత్మకమైనదో దీనిని బట్టి మనం ఊహించగలం.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in